హైదరాబాద్ వార్త

గోల్ 'మాల్'

షాపింగ్ మాల్స్‌లో ఇష్టారాజ్యంగా రేట్లు

అసలు ధర ఒకటైతే ప్యాకింగ్‌పై మరోరేటు

అక్రమాలను అరికట్టాలని గగ్గోలు పెడుతున్న వినియోగదారులు

చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్న తూనికలు కొలతల శాఖ అధికారులు

హైదరాబాద్, నవంబర్ 14, ప్రభాతవార్త: నగరంలో షాపింగ్ చేయడమంటే వినియోగదారులు బెంబేలెత్తాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. పైకి హంగూ ఆర్భాటాలతో ఆకర్షణీయంగా ఉండే ఈషాపింగ్ మాల్స్‌లో లోపలికివెళ్లిన కస్టమర్లను నిలువు దోపిడీ చేస్తున్నారు. కళ్లు చెదిరే లైట్లతో,ఆకర్షనీయమైన డిస్‌ప్లే వెనుక జరిగేందంతా మోసమే.. షాపింగ్ మాల్ సోకు చూసి లోపలికెళ్లామా మనం అడ్డంగా బుక్కయిపోవడం ఖాయం. ఆఫర్లతో పేరుతో వినియోగదారులను ఆకట్టుకునే షాపింగ్ మాల్స్ తూనికలు-కొలతలు నాణ్యత విషయంలో మాత్రం కష్టమర్లను మోసగిస్తున్నాయి. ప్రతి షాపింగ్ మాల్‌లోనూ ఏవస్తువైనా నిర్ధేశించిన ధరకన్నా ఎక్కువ అమ్మరాదన్న నియమం ఉంది. కానీ ఈబడా షాపింగ్ మాల్స్‌లో ఆనియమాలకు తిలోదకాలిచ్చి ఎమ్మార్పీ కంటే ఎక్కువ రేటుకే అమ్ముతున్నారు. హైదరాబాద్‌లో నలుమూలలా పెరుగుతున్న ప్రజల అవసరాలకు అనుగుణంగా ఈ షాపింగ్‌మాల్స్ వెలుస్తున్నాయి. అందులోనూ అనేక కంపెనీలు ఈవ్యాపారంలోకి దిగడం వాటి మధ్య పోటీ పెరగడంతో మోసాలకు ఊతమిస్తున్నాయి. తూనికలు కొలతలు అధికారులు ఈషాపులపై దాడి చేసి చర్యలు తీసుకున్నా.. వినియోగదదారులు కూడా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని ఈపరిస్థితులు తెలియజేసున్నాయి.

వస్త్ర వ్యాపారంలోనూ.. వస్త్రాలపై జీఎస్టీ ఉండటంతో ఇతర ప్రాంతాల నుండి బిల్లులు లేకుండా సరుకు దిగుమతి చేసుకొని ఎమ్మార్పీపై అధనంగా భారం మోపుతున్నారు. జీఎస్టీ ప్రారంభైన రెండు మూడు నెలల వరకు పన్ను రిటర్న్ దాఖలుపై దృష్టాపెట్టిన వ్యాపారులు ఆదాయంపై తీవ్రప్రభావం చూపడంతో జీరో వ్యాపారం పైనే మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తుంది. జీఎస్టీతో ధర పెరిగిందని బిల్లులు కావాలంటే మరి కొంత చెల్లించాల్సి ఉంటుదనే కారణంతో వినియోగదారులకు ఎలాంటి బిల్లు చెల్లించకుండానే క్రయ విక్రయాలు చేస్తున్నారు. జీఎస్టీ పేరుతో వచ్చే సొమ్ము నేరుగా వ్యాపారి జేబుల్లోకి వెళుతుండగా ఇటు ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుండటంతోపాటు సామాన్యుడిపై ధరభారం అధికమవుతోంది.

ప్యాకింగ్ నిబంధనలు.. ప్యాకేజ్డ్ కమోడిటీస్ నిబంధనల ప్రకారం ప్రతి ప్యాకెజ్‌పై తయారీ దారుడి పేరు,చిరునామా, ఎప్పుడు తయారుచేశారు. వస్తువు పేరు నికర బరువు, అన్ని పన్నులతో కలిపి ఎమ్మార్పీ, వినియోగదారుల సహాయ కేంద్రం ఫోన్ నంబర్ తదితర వివరాలు ముద్రించాల్సి ఉంటుంది.వీటిలో ఏఒక్కదాన్ని ముద్రించకపోయినా అది ఉల్లంఘనకిందకే వస్తుంది.అయితే కొన్ని షాపింగ్ మాల్స్‌లో మాత్రం ఈనిబంధనలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. కొన్ని మాల్స్‌లో భూతద్దం పెట్టి వెతికినా కూడా ఈసమాచారం కనిపించడం లేదు. కేవలం ఎమ్మార్పీతో కూడిన స్టిక్కర్లను మాత్రమే అంటించి అమ్మకాలు జరుపుతున్నారు. అయితే మాల్స్‌లో వస్తువులను కొనేందుకు వెళ్లే వినియోగదారులు తాము కొనుగోలు చేసే వస్తువుపై ప్యాకింగ్ నిబంధనల ప్రకారం ముద్రించి ఉన్నాయో లేదో గమనించాలని ఎటువంటి అనుమానం కలిగినా తమదృష్టికి తీసుకురావాలని తూనికలు కొలతలు అధికారులు తెలుపుతున్నారు.

టీఎస్ ఎస్పీడీసీఎల్ ఎస్ఇ పేరిట వసూళ్లు

అవినీతికి కేరాఫ్ బోయిన్‌పల్లి డీఇ కార్యాలయం ● ఓ అధికారి లీలలు, ఏడీఇలు, ఏఇలతో వసూళ్లు

అవినీతి తిమింగలాలకు కోట్లలో అక్రమాస్తులు..

టీఎస్ ఎస్పీడీసీఎల్ సికింద్రాబాద్ సర్కిల్ ఎస్ఇ కార్యాలయంతోపాటు డీఇ, ఏడీఇ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న కొందరు అవినీతితో భారీగా రూ.కోట్లలో అక్రమ ఆస్తులు సంపాదించారని పలువురు పేర్కొంటున్నారు. అక్రమ సంపాదనతో నగరం , శివార్లు వారి స్వంత జిల్లాల్లో కొందరు అధికారులు అపార్ట్‌మెంట్లు, స్థలాలు, వ్యవసాయ భూములు కొనుగోలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ)తోపాటు విజిలెన్స్ విభాగాలు దృష్టి సారిస్తే అవినీతి తిమింగలాల అక్రమ ఆస్తులు అదే విధంగా అక్రమాలు బయటపడనున్నాయని పలువురు పేర్కొంటున్నారు. బోయిన్‌పల్లి డీఇ కార్యాలయంలో డీటిఆర్‌లతోపాటు కొత్త కనెక్షన్లు, ప్యానల్‌బోర్డుల మంజూరులో జరుగుతున్న జాప్యంతోపాటు కొందరు అధికారుల అక్రమ వసూళ్ళపై వివరణ కోరేందుకు టీఎస్ ఎస్పీడీసీఎల్ సికింద్రాబాద్ సర్కిల్ ఎస్ఇకి ఫోన్ చేయగా ఆయన ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

బాలానగర్ జోన్ ప్రతినిధి, నవంబర్ 14 ప్రభాతవార్త: టీఎస్ ఎస్పీడీసీఎల్ బోయిన్‌పల్లి డివిజన్ (డీఇ) కార్యాలయం అవినీతి, అక్రమార్జనకు నిలయంగా మారింది. ఇక్కడ కీలక బాధ్యతల్ని నిర్వహిస్తోన్న ఓ అధికారి అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారారు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్న చందంగా ఇక్కడి అధికారితోపాటు కొందరు వసూల్ రాజాలు అయితే సికింద్రాబాద్ సర్కిల్ సూపరిండెంటింగ్ ఇంజనీర్(ఎస్ఈ)కి కూడా మామూళ్లు ఇవ్వాల్సి ఉంటుందని డీటీఆర్, కనెక్షన్ల మంజూరుకు గాను పెద్దఎత్తున అక్రమ వసూళ్లు చేస్తూ రెండు చేతులా సంపాదిస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. అక్రమాలతో కోట్లఆస్తుల్ని కూడబెట్టుకున్న టీఎస్ ఎస్పీడీసీఎల్ ఉన్నతాధికారులతోపాటు అధికారులపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)తోపాటు విజిలెన్స్ విభాగం అధికారులు దృష్టిసారించడంలేదనే విమర్శలు ఉన్నాయి. బోయిన్‌పల్లి డివిజన్ (డీఇ)కార్యాలయం పరిధిలో ఆర్.ఆర్‌నగర్, బోయిన్‌పల్లి, బాలానగర్ సబ్ డివిజన్ (ఏడీఇ) కార్యాలయాలు ఉన్నాయి. ఈ కార్యాలయాల్లో కూడా కొందరు అధికారులు వసూల్ రాజాలుగా మారి ముడుపులిస్తేనే పనులు చేస్తున్న ట్లు లేకుంటే ప్రజల్ని కాళ్ళ చెప్పలరిగేలా కార్యాలయాల చుట్టూ తిరుగాల్సిన పరిస్థితి సృష్టిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. డీఇ, ఏడీఇ, ఏఇ కార్యాలయాల్లో అవినీతి ఘనాపాటీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా సీజీఎంతో పాటు ఎస్ఇ పట్టించుకోకపోవడంలో అంతర్యమేమిటో వారికే తెలియాలి. పలు ప్రాంతాల్లో బహుళంతస్తుల భవనాలతోపాటు వ్యక్తిగత గృహాలు, కమర్షియల్ భవనాలు. పెద్దఎత్తున వెలుస్తున్న నిర్మాణాలు అక్రమార్కులకు కాసులు కురిపిస్తున్నాయి. విద్యుత్ శాఖలో ప్రతి నెల లక్షల్లో జీతాలు తీసుకుంటున్నా, లంచాలు లేకుండా కొంత మంది అధికారులు ఏ పనీ చేయడంలేదు. డీఇ, ఏడీఇ కార్యాలయాల పరిధిలో పెద్ద ఎత్తున కొత్త కనెక్షన్ల కోసం దరఖాస్తు చేస్తున్నారు. కొత్త కనెక్షన్ మంజూరు మొదలు, అపార్ట్‌మెంట్‌ల్ డీటీఆర్‌తోపాటు విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలంటే ఓ రేటు, త్రీఫేజ్ కనెక్షన్ తీసుకోవాలంటే మరో రేటు, మీటర్ చేంజ్‌చేసుకోవాలంటే ఒక్కోరేట్ ఇలా ఒక్కో పనికి ఒక్కొక్క రేట్ పిక్స్ చేసి అక్రమాలకు పాల్పడుతున్నారు. బహుళ అంతస్తుల భవనాలతోపాటు కమర్షియల్ భవనాలు, భవనాలకు కనెక్షన్ ఇచ్చేటపుపడు లోడ్ ఆధారంగా ప్రత్యేక డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు(డీటీఆర్)లు ఏర్పాటు చేయాలి. అపార్ట్‌మెంట్లకు డీటీఆర్, కొత్త విద్యుత్ కనెక్షన్ ఇచ్చేందుకు కొంత మంది లక్షలు డిమాండ్ చేస్తున్నారు. కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నా అధికారులకు లంచాలు ఇచ్చేంత వరకు పనులు కావడంలేదు. అపార్ట్‌మెంట్లతోపాటు భవనాలకు 4 మీటర్లు దాటితే ప్యానల్ బోర్డు తప్పక ఏర్పాటు చేసుకోవాలి. అయితే అధికారులు అడిగినతంత చెల్లిస్తేనే పలు ప్రాంతాల్లో ప్యానల్ బోర్డులేకున్నా మీటర్లు కేటా యిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. ఎఇ నుంచి మొదలుకుని డీఈ, ఏడీఇ, ఏఇ టెక్నిల్ ఇంజ నీర్లకు ఇలా ప్రతి ఒక్క అధికారికి ముడుపులు చెల్లిస్తేనే పనులు జరుగుతున్నాయి. సంబంధిత అధికారులకు డబ్బులు ఇవ్వకపోతే కార్యాలయాల చుట్టూ తిరుగా ల్సిన పరిస్థితులు నెలకొన్నాయి ఎవరైనా మామూళ్ళను ఎందుకు ఇవ్వాలని ఉన్నతాధికారులు, కిందిస్థాయి అధికారులను అడిగితే తమ కుర్చీకోసం లక్షలు ఖర్చుపెట్టామని, మామూళ్ళను ఇవ్వకతప్పదని అంటున్నట్లు తెలిసింది. కొందరు అధికారులు అయితే బంధువులు, ఇతరులను బినామీ లుగా పెట్టుకుని కాంట్రాక్ట్ పనులను దక్కించుకుంటున్నారని తెలిసింది. కొత్త విద్యుత్ కనెక్షన్లకు వర్క్ ఎస్టిమేషన్ నుంచి బహుళ అంతస్తుల భవనాలకు ప్యానల్‌బోర్డులు, డీటీఆర్, మీటర్ల జారీలకు అందినంత దండుకుంటున్నారు. డీఇతోపాటు ఏడీ ఇలు, ఎఇలు కార్యాలయాలకు ఎప్పుడు వస్తున్నారో ఎప్పుడు పోతున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. వీరిపై ఉన్నతాధికారుల నిఘా కొరవడడంతో కార్యాలయాలను తమ స్వంత ఎస్టేట్‌ల్లా భావిస్తూ తమ కు చిత్తం వచ్చినప్పుడు కార్యాలయాలకు వస్తూ, పోతుండడతో ఆయా పనుల కోసం వచ్చే వినియోగదారులు విసిగిపోతున్నారు. వినియోగదారులను దోచుకోవడమే తమ విధి అన్నట్టుగా కొందరు ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నా రని బాహాటంగా విమర్శలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులతోపాటు కింది స్థాయి అధికారులు తనిఖీలు, సమావేశాల పేరుతో కార్యాలయాలకు రావడం లేదు. మరుసటి రోజు వచ్చిన వారికి అధికా రులు సకాలంలో కలవడానికి సమయం ఇవ్వకపోవడంతో వినియోగదా రులకు గంటల కొద్ది నిరీక్షణ తప్ప డంలేదు. అయితే ఉన్నతాధికారులు పలు కార్యాలయాల్లో తనిఖీలను మరిచి పోయారన్నట్లుగా ఉంది. తనిఖీలు లేకపో వడం అధికారులు, సిబ్బందికి వరం గా మారింది. వీరు కార్యాలయానికి ఎప్పు డు వస్తారో ఎప్పుడు పోతారో తెలి యక వివిధ పనులపై వస్తున్న ప్రజలు పడిగాపులు కాయాల్సిన దుస్థితి నెలకొంది.

ఘనంగా బాలల దినోత్సవాలు

షాడోస్ కుంగ్‌ఫూ మైదానంలో బలల దినోత్సవం సందర్భంగా జరిగిన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

నార్సింగి, నవంబర్ 14 ప్రభాతవార్త : గండిపేట్ మండల పరిధిలోని వివిధ విద్యాలయాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ గ్రామంలో ఉన్న ఎస్ఎంపి పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా బాలల దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని పేర్కొన్నారు. చిన్నారులకు సరైన మార్గ నిర్దేశకత్వం చేస్తే వారు భావి భారతం అభివృద్ధి పాటుపడుతారన్నారు. మా పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధనతో పాటు సామాజిక అంశాలపై సరైన అవగాహన కల్పిస్తూ సంపూర్ణ విజ్ఞానాన్ని అందజేస్తున్నామని తెలిపారు.

షాడోస్ కుంగ్‌ఫూ మైదానంలో.. అలాగే హైదర్షాకోట్‌లోని షాడోస్ కుంగ్ ఫూ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవంను పురస్కరించుకొని చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించారు. మ్యూజికల్ చైర్, స్లో సైక్లింగ్ వంటి పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. విద్యార్థులు సుమారు రెండు గంటల పాటు మైదానంలో ఆడి,పాడి ఆనందంతో కేరింతలు కొట్టారు. ఈ సందర్భంగా గ్రాండ్ మాస్టర్ మురళీ కృష్ణంరాజు, అధ్యక్షులు కిషోర్‌లు మాట్లాడుతూ చిన్నారులందరికి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతీ వ్యక్తి జీవితంలో చదువు ముఖ్యమే అని, దానితో పాటు ఆరోగ్యం కూడా ప్రధానమైందన్న విషయాన్ని పిల్లలు, పెద్దలు గుర్తుంచుకోవాలన్నారు. అనంతరం సీనియర్ విద్యార్థి రాజుకు మాస్టర్ మురళీ కృష్ణంరాజు ఓ ద్విచక్రవాహనంను బహుమతిగా అందజేశారు. మాస్టర్లు నాగరాజు, రామ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా మామ్ అవార్డ్స్-2023

చిన్నారులతో కలిసి ఫ్యాషన్ షోలో పాల్గొన్న మాతృమూర్తులు

గచ్చిబౌలి, నవంబరు 14 ప్రభాతవార్త : బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని గచ్చిబౌలి ఐటి కారిడార్‌లో ఎఎంరెడ్డి ఆటిజం సెంటర్ ఆధ్వర్యంలో మామ్ అవార్డ్స్-2023ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు డాక్టర్ వేణుగోపాలచారి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అవార్డులను అందజేశారు. ఆటిజంతో బాధపడుతున్న చిన్నారులకు సేవలందిస్తున్న వైద్యులు, ఆటిజం సెంటర్లు, ఉత్తమ మాతృమూర్తులను వివిధ కేటగిరీల్లో ఎంపిక చేసి అవార్డులను అందించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎఎంరెడ్డి, నటి సనా, నటుడు యశ్వంత్‌లతో పాటు డాక్టర్లు పాల్గొన్నారు.

ప్రజా అవసరాల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు

ఎర్రగడ్డలో ఫుట్ అవర్ బ్రిడ్జ్ ప్రారంభిస్తున్న మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్,మహ్మద్‌ఆలీ,నగరమేయర్ గద్వాల విజయలక్ష్మి

యూసుఫ్‌గూడ, నవంబర్ 14, ప్రభాతవార్త : ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని రాముఖ్యమంత్రి కేసీఆర్ అనేక అభివృద్ధికార్యక్రమాలు చేపడుతున్నామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారంఎర్రగడ్డలోరూ.5కోట్లతో ఏర్పాటుచేసిన ఫోటోవర్ బ్రిడ్జ్‌ని రాష్ట్ర హోం శాఖ మంత్రి మహ్మద్ ఆలీ, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మీలతో కలసి శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలో మొత్తం 38వరకు ఫోటోవర్ బ్రిడ్జి నిర్మించాల్సి ఉందని ప్రస్తుతం ఎనిమిది బ్రిడ్జిలు నిర్మించడం జరిగిందని అన్నారు. పంజాగుట్టలో మాదిరిగానే ఇక్కడ నిర్మించిన బ్రిడ్జికి ప్రత్యేకంగా ఎస్కలేటర్, లిఫ్ట్ సౌకర్యాలు ఉన్నాయని అన్నారు. ఈప్రాంతంలో ఇఎస్ఐ ఆసుపత్రి ఉందని వ్యాపార సముదాయాలు ఎక్కువగా ఉన్నాయని కాలేజిలు, స్కూల్‌లు ఉన్నాయని అందరికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.

రంగారెడ్డి జిల్లాలో బండ్లగూడను ఆదర్శంగా నిలుపుతాం : ప్రకాశ్‌గౌడ్

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ తదితరులు

నార్సింగి, నవంబర్ 14 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌ను రంగారెడ్డి జిల్లాలోనే అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం బండ్లగూడ కార్పోరేషన్ పరిధిలోని 7,9,10,11,12, 15,18,19 వార్డులలో సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ పనులకు మేయర్ మహేందర్‌గౌడ్, కమీషనర్ వేణుగోపాల్‌రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే అభివృద్ధి పులకు శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని భూగర్భ డ్రైనేజి పనులను వేగంగా చేయిస్తున్నామన్నారు. అలాగే ప్రతీ ఇంటికి నల్లా కనెక్షన్‌ను ఇచ్చి కృష్ణానీటిని తాగించే బాధ్యత మాదేనని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇప్పుడు 90.శాతం మంది ప్రజలకు నల్లా కనెక్షన్‌లు ఉన్నాయని, నూతనంగా ఏర్పడ్డ కాలనీలు, కట్టుకొన్న ఇళ్లకు అతి త్వరలోనే పైపులు వేసి 100.శాతం ఇళ్లకు నల్లా కనెక్షన్‌ల ద్వారా నీటిని సరఫరా చేసి చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు రాందాస్, టీఆర్ఎస్ కార్పోరేషన్ అధ్యక్షులు సురేష్‌గౌడ్, కార్పోరేటర్లు పద్మావతి పాపయ్య యాదవ్, నిగిలారెడ్డి, శ్రీలత గౌడ్, ప్రశాంత్ నాయక్, అస్లాం, రాము, ఆసగర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.వెంకట్‌రెడ్డి, సీనియర్ నేతలు నాగరాజు, గోపాల్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గీతాంజలి దేవ్‌శాల రజతోత్సవాలు

హైదరాబాద్, నవంబర్ 14,ప్రభాతవార్త: గీతాంజలిదేవ్‌శాల రజతోత్సవ వేడు కలు ఘనంగా జరిగాయి. ఈమేరకు సోమవారం సికింద్రాబాద్ లోని పాఠశాల ఆవరణలో నిర్వహించిన వేడుకలు మంత్రి మల్లా రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను ఎప్ప టికప్పుడు అందిపుచ్చుకుంటూ ముందుకుసాగాలన్నారు. ఈసందర్భంగా యాజమాన్యాన్ని, ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో వ్యవస్థాపకురాలు గీత కరన్,నిర్వాహణాధికారి శ్రీజయ్ కరన్, సహవ్యవస్థాపకురాలు మాధవి చంద్ర, నితాషా కరన్, శ్రీనావల్ చంద్ర, జయకరణ్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఆటో డ్రైవర్ మృతి

సంజీవరెడ్డి నగర్, నవంబర్ 14 ప్రభాతవార్త : అనారోగ్యంతో ఆటో డ్రైవర్ మృతి చెందిన సంఘటన సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్స్‌పెక్టర్ ముత్తుయాదవ్ తెలిపిన వివరాల ప్రకారం సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రాజు అనే వ్యక్తి వద్ద జింకలవాడలో నివాసం ఉంటున్న మహ్మద్ అబ్దుల్ రసూల్ దగ్గర ఆటో రెంటుకు తీసుకుని ఆటో నడుపుతూ జీవన సాగిస్తున్నాడు. కాగా ఈ నెల 11వ తేదీన ఉదయం సుమారు 10గంటల ప్రాంతంలో హెచ్‌పి రోడ్ దగ్గర ఆటో డ్రైవర్ రాజు బిపి ప్రెజర్‌తో క్రిందపడి స్పృహ కల్పోయాడు. వెంటనే స్థానికుల సమాచారం మేరకు అతన్ని గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ ఈ నెల 12వ తేదీన ఉదయం 11 గంటల ప్రాంతంలో బిపి పెరిగి చనిపోయాడని తెలిపారు. ఈ ఫోటోలోని వ్యక్తి యొక్కు కుటుంబ సభ్యులు లేదా బంధువులు ఎవరైనా తెలిసినచో సనత్‌నగర్ పోలీస్‌వారిని సంప్రదించగలరని ఇన్స్‌పెక్టర్ ముత్తుయాదవ్ తెలిపారు.

మాజీ ఎమ్మెల్యేపై దాడికి యత్నం

సంజీవరెడ్డి నగర్, నవంబర్ 14 ప్రభాతవార్త : సనత్‌నగర్ మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూనపై శనివారం అర్ధరాత్రి ఓ దుండగుడు దాడికి యత్నించాడు. మాజీ ఎమ్మెల్యే ప్రసూన మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం ఓ అగంతకుడు ఇంట్లోకి చొరబడి, రెండో అంతస్తులో కిటికీ తలుపులను తెరవడానికి ప్రయత్నించాడు. డ్రైవర్ గమనించి లైట్స్ ఆన్ చేయడంతో కిందికి దూకి పక్కనే ఉన్న బారులోకి వెళ్ళిపోగా, మాజీ ఎమ్మెల్యే అనుచరులు దుండగుడిని పట్టి పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు.

నాకు రక్షణ కల్పించండి.. తనకు ప్రాణహాని ఉందని తనకు రక్షణ కల్పించాలని అన్నారు. రాజకీయ కక్షల కారణంగానే దాడికి యత్నించారని కాట్రగడ్డ ప్రసూన ఆరోపిం చారు. వైఎస్ఆర్‌సిపి నాయకులు కరణం వెంకటేష్, పీఏ త్రివేది సహకారంతోనే దాడికి యత్నించారని ఆరోపించారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే.. కఠిన చర్యలు

మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

అమీర్‌పేట్‌లో పర్యటిస్తున్న మంత్రి తలసాని

సంజీవరెడ్డినగర్, నవంబర్ 14, ప్రభాతవార్త : శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. సోమవారం అమీర్‌పేట్‌లోని ఇడబ్ల్యూఎస్, ఎస్ఆర్‌టి క్వార్టర్స్‌లలో వివిధ శాఖల అధికారుల తో కలిసి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ అమీర్‌పేటలో పర్యటించారు. ప్రధానంగా అర్ధరాత్రి వరకు బర్త్‌డే వేడుకలను నిర్వహిస్తూ కాలనీ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మంత్రికి స్థానిక మహిళలు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా వాహనాలను రోడ్లపైనే నిలిపి ఉంచుతున్నారని, ఇరుకైన రోడ్లు కావడంతో చాలా అవస్థలు పడల్సి వస్తుందని వివరించారు. సమస్య లను విన్న మంత్రి తలసాని శ్రీని వాస్‌యాదవ్ స్పెషల్ డ్రైవ్ చేపట్టి రోడ్లపై పార్కింగ్ చేసే వాహనాలను స్వాధీనం చేసుకోవా లని, కాలనీ ప్రజలను ఇబ్బందులకు గురిచేసే వారిపై కఠిన కేసులు నమోదుచేయాలని ఎస్సార్‌నగర్ ఇన్స్ పెక్టర్ సైదులు, ట్రాఫిక్ పోలీ సులకు ఆదేశిం చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ నామన శేషుకుమారి, డిసి మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

బేగంపేట టీటీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన చిల్డ్రన్స్‌డే వేడుకలలో పాల్గొన్న నార్త్ డిస్ట్రిక్ట్ ట్రాఫిక్ డీసీపీ ప్రకాష్‌రెడ్డి

తల్లిదండ్రులు ఆలోచిద్దాం అన్నారు.. కానీ ఆ మైనర్ ఆత్మహత్య చేసుకున్నాడు

ఒక్కసారి ప్రేమిస్తే చాలు ప్రాణాలిచ్చేందుకు కూడా వెనకాడరు. తనను ప్రేమించి మరొకరిని పెళ్లి చేసుకుంటే ఆ ప్రేమికులు తట్టుకోలేక ప్రాణాలు తీసుకోవడం చూస్తున్నాం. కొందరు తమ ప్రేమను ఇంట్లో చెబితే ఒప్పుకుంటారో లేదో అని ముందే భయపడి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. తాజాగా ఓ మైనర్ తన ప్రేమను ఇంట్లో చెప్పగా వారు కాస్త ఆగి ఆలోచిద్దాం అనడంతో.. మనస్తాపం చెంది బలవన్మరణానికి పాల్పడ్డాడు. అయితే ఆ ప్రేమ వయసు పరిణతి చెందిన తరువాతే అయితే బాగుంటుంది. తెలిసీ తెలియని వయసులో కలిగే ఆకర్షణను ప్రేమగా ఊహించుకొని ప్రాణాల మీదకు తెచ్చుకొంటున్నారు కొందరు. తాజాగా సికింద్రాబాద్‌లో కన్నవారు తన ప్రేమను కాదన్నారని మనస్తాపంతో.. ఓ మైనర్ బాలుడు రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

హైదరాబాద్, నవంబరు 14 ప్రభాతవార్త : పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన సంతోష్ అనే 17 ఏళ్ల మైనర్ బాలుడు ఒక అమ్మాయిని ప్రేమించాడు. ధైర్యం చేసి తన ప్రేమ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పాడు. దాంతో వారు వెంటనే ఒప్పుకోకుండా మరో సంవత్సరం ఆగిన అనంతరం ఆలోచిద్దామని చెప్పారు. వారి సమాధానానికి సంతోష్ మనస్తాపానికి గురయ్యాడు. దాంతో ఇంట్లో నుంచి బయలుదేరిన బాలుడు సోమవారం సికింద్రాబాద్‌లో గుర్తు తెలియని రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తల్లిదండ్రులు తన ప్రేమ విషయంలో సరైన నిర్ణయం తీసుకోకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

హైకోర్టు తీర్పు ప్రకారం ఉద్యోగాలు ఇవ్వాలి

ధర్నాలో పాల్గొన్న డిఎస్సీ మెరిట్ అభ్యర్థులు

సైఫాబాద్, నవంబరు 14 ప్రభాతవార్త: డిఎస్సీ-2008 బిఇడి మెరిట్ అభ్యర్థు లకు హైకోర్టు తుది తీర్పు ప్రకారం తక్ష ణమే తమకు ఉద్యోగాలు కల్పించి, న్యాయం చేయాలని కోరుతూ అభ్యర్థులు సోమ వారం బషీర్‌బాగ్ లోని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. మెరిట్ అభ్యర్థుల అసోసియేషన్ అధ్యర్యలో జరిగిన ఈ ధర్నాలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన అభ్యర్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు పి.

తిరుమలగిరి డంపింగ్ యార్డును తొలగించాలి : మర్రి రాజశేఖర్ రెడ్డి

కంటోన్మెంట్, నవంబర్ 14, ప్రభాతవార్త : కంటోన్మెంట్ 7వ వార్డు తిరుమలగిరి మహాత్మగాంధీ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో కొనసాగుతున్న చెత్త డంపింగ్ యార్డును తొలగించాలని, సికింద్రాబాద్ ఏఓసి ఆర్మీ ఏరియాలలో గేట్లను మూసివేయాలనుకున్న నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని కోరుతూ సోమవారం మల్కాజిగిరి పార్లమెంట్ టిఆర్ఎస్ ఇన్ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డిల ఆధ్వర్యంలో సిఈఓలు మధుకర్, అజిత్ రెడ్డిలకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, నళిని కిరణ్, శ్యామ్, టిఆర్ఎస్ నాయకులు పెద్దాల నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.



అజిత్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న మర్రి రాజశేఖర్ రెడ్డి

వారం గడిచినా డ్రైనేజీ పనులు నిల్..!

ఖైరతాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త : పేరు పెద్ద..ఊరు దిబ్బ..అన్నట్లుంది ఖైరతాబాద్ సామెత. వారం రోజులకుపైగా నిలిచిపోయిన డ్రైనేజీ పనులు ఇంకా జరగడం లేదని, తవ్వినందువల్ల స్థానికంగా రాకపోకలు సాగించే పాదచారులకు, వాహనదారులకు అనేక ఇబ్బందులు అవుతున్నాయని ఖైరతాబాద్ పురాతన కల్లు కాంపౌండ్ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు తవ్వివదిలేసిన చోట డ్రైనేజీ పనులు చేపట్టాలని అక్కడి బస్తీల, కాలనీల వాసులు కోరుతున్నారు. త్వరితగతిన పనులు ఎందుకు జరగడం లేదో పైస్థాయి అధికారులు, స్థానికంగా ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకోవాలని స్థానికంగా ప్రజలు కోరుతున్నారు.

వైభవంగా పి.సుశీల జన్మదిన, టి.ఎల్.కాంతారావు జయంతి

రవీంద్రభారతి, నవంబరు 14, ప్రభాతవార్త : శృతిలయ ఆర్ట్స్ అకాడమీ, సీల్‌వెల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పద్మభూషణ్ పి.సుశీల జన్మదినం, ప్రముఖ నటుడు టి.ఎల్.కాంతారావు జయంతి వేడుకలను పురస్కరించుకొని 'పూవువలె విరబూయవలే' సినీసంగీత విభావరి, పలువురు ప్రముఖ టీవీ నటులకు టీవి స్టార్ ఎక్సలెన్సీ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు సీల్‌వెల్ సీఎండి బండారు సుబ్బారావు, శృతిలయ అధ్యక్ష కార్యదర్శులు బి.భీమ్‌రెడ్డి, ఆమనిలు విలేకరులకు తెలిపారు. రవీంద్రభారతి ప్రధాన మందిరంలో 17 గురువారం మధ్యాహ్నం 1నుండి రాత్రి 10గంటల వరకు జరిగే ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథులుగా రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్, ప్రముఖ సినీనటుడు మురళీమోహన్‌లు, విశిష్ట అతిథులుగా డా. మహ్మద్‌రఫీ, ఎం.ఎ.రహీమ్, ప్రముఖ గాయని ఆమని, గౌరవ అతిథులుగా కోలేటి దామోదర్‌గుప్తా, వై.విజయకుమార్, డా. కుసుమ భోగరాజు, డా. టి.పట్టాభి, డా. హరినారాయణరెడ్డి తదితరులు పాల్గొని పలువురు ప్రముఖ టీవీ నటులను ఘనంగా సత్కరించి టీవి స్టార్ ఎక్సలెన్సీ అవార్డులు అందజేస్తారని, సభకుముందు సభానంతరం సీల్‌వెల్ సినీ సుస్వరాలు-26 శీర్షికన ప్రముఖ గాయని ఆమని నేతృత్వంలో వర్ధమాన గాయకులచే పూవువలె విరబూయవలే సినీసంగీత విభావరి ఉంటాయని, అధికసంఖ్యలో సినీ, బుల్లితెర ప్రేమికులు, ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి కార్యక్రమాలను ఆస్వాదించి విజయవంతం చేయాలని బండారు సుబ్బారావు, ఆమని, భీంరెడ్డిలు కోరారు.

నిజాం కళాశాల విద్యార్థుల ఆందోళనకు ఎబివిపి మద్దతు

సైఫాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త : రాష్ట్రంలో ప్రతి ఏడాది ఉన్నత విద్యలో అమ్మాయిల సంఖ్య పెరుగుతున్నదని కాని దురదృష్టవశాత్తు రాష్ట్రంలో పెరుగుతున్న విద్యార్థులకు అనుగుణంగా నాణ్యమైన విద్య, వసతి కల్పించడంలో ప్రభుత్వం విఫలం చెందిందని ఎబివిపి ఆరోపించింది. ఈ మేరకు సోమవారం నాడిక్కడ ఎబివిపి నాయకులు సమావేశమై నిజాం కళాశాలలో విద్యార్థులు చేస్తున్న ఆందోళన కార్యక్రమానికి సంపూర్ణంగా మద్దతు ప్రకటించారు. తక్షణమే డిగ్రీ విద్యార్థులకు హాస్టల్‌లో వసతి సౌకర్యం కల్పించాలని, అమ్మాయిలను ఇబ్బందులకు గురిచేయరాదని నాయకులు హెచ్చరించారు. గత 8 రోజులుగా విద్యార్థులు ఆందోళనలు చేస్తుంటే వైస్-ఛాన్సలర్ పట్టించుకోకపోవడం దారుణమన్నారు. విద్యార్థులు చేస్తున్న ఉద్యమానికి ఎబివిపి సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, సిడబ్ల్యూసి సభ్యుడు హరి, కార్యదర్శి కమల్ సురేష్, కళాశాల నాయకులు శ్రావణ్, సాయికుమార్, సురేష్, రాకేష్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

ఎంఎన్‌జె ఆసుపత్రి వద్ద అన్నదానం

అన్నదానం చేస్తున్న ఎస్.ఎం.ముజీబ్ హుస్సేనీ

గన్‌ఫౌండ్రి, నవంబర్ 14, ప్రభాతవార్త : టిఎన్‌జిఓ యూనియన్, అసద్‌అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఎం.ఎన్.జె క్యాన్సర్ ఆసుపత్రి వద్ద రోగులకు సహాయకులకు డాక్టర్, సేవరత్నా, టిఎన్‌జిఓ అధ్యక్షులుఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహకఅధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్, జిల్లాకార్యవర్గసభ్యులు ఖలీద్‌అహ్మద్, వైదిక్‌శాస్త్రి, ఎం.ఎ ముఖీమ్‌ఖురేషీ, శ్రీధర్‌నాయుడు, క్యాన్సర్‌ఆసుపత్రి సిబ్బంది బి.శివకుమార్, చంద్రశేఖర్, నాలుగవ తరగతి యూనియన్ అసోసియేట్‌అధ్యక్షులు ఎమ్.ఎ.ముజీబ్, పి.ఆర్.ఓ మహమ్ముద్‌వహిద్ తదితరులు పాల్గొన్నారు.

మధుమేహంపై అవగాహన

- క్లీనిక్‌ను ప్రారంభించిన కుటుంబసంక్షేమశాఖ కమీషనర్ శ్వేతామహంతి, ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్.బి.నాగేందర్

అఫ్జల్‌గంజ్, నవంబర్ 14, ప్రభాతవార్త : నిర్వారణ, మంధులు, ఆహార ఆలవాట్ల ద్వారా మధుమేహాన్ని అదుపులో పెట్టుకోవచ్చనీ కుటుంబ సంక్షేమశాఖ కమీషనర్ శ్వేతామహంతి అన్నారు. ప్రపంచ మధుమేహ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉస్మానియా ఆసుపత్రిలో ఎండోక్రైనాలజీ విభాగం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన క్లీనిక్ అవగాహన శిభిరం, హిమోఫిలియా కేంద్రాన్ని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ బి.నాగేందర్, డాక్టర్ రాకేష్‌సహాయ్, నీలవేణిలతో కలిపి ఆమెప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నతనంలోనే మధుమేహంతో బాధపడుతున్న, చిన్నారులను అప్యాయంగా పలకరించారు. సరైన పౌష్టిక ఆహారం సకాలంలో మందులు తీసుకోవడం వల్ల మధుమేహాన్ని నియంత్రణలో పెట్టు కోవచ్చనీ ఆమె సూచించారు. ఏవిధమైన ఆహారం, రోజుకు ఎన్నిసార్లు మందులు వేసుకోవాలనే దానిపై వారిలో అవగాహణ పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అంతకు ముందు పాత భవనం వద్ద నుంచి ఓపి భవనం వరకు వైద్యులు, వైద్యసిబ్బంది ప్లకార్డులు పట్టుకుని అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్యులు మనీషా సహాయ్ త్రివేణి, ఆర్ఎంఓలు శేషాద్రి, ఎండి.రఫీ, మాధవి, సాయిశోభ, సుష్మ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

టిపియుఎస్ సేవలను మరింత విస్తరించి ప్రైవేట్ ఉద్యోగుల సంక్షేమం కోసం పాటుపడాలి : ప్రభుత్వవిప్ గాంధీ

కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 14, ప్రభాతవార్త : తెలంగాణ వ్యాప్తంగా టిపిఎస్ సేవలను విస్తరించి ప్రైవేట్ ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేయాలని ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ సూచించారు. తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం మహిళా అధ్యక్షురాలుగా నియమితులైన శ్రావణిరెడ్డితో పాటుగా శేరిలింగంపల్లి మహిళా విభాగం నూతన కమిటీ నియామకం సందర్భంగా వారికి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములుతో కలిసి అరికెపూడి గాంధీ నియామక పత్రాలను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ గాంధీ మాట్లాడుతూ ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు, కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్న తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం వారు సేవలను మరింత విస్తరించాలన్నారు. మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు శ్రావణిరెడ్డి శేరిలింగంపల్లి అధ్యక్షురాలు మల్లెల జయ, ప్రధాన కార్యదర్శి భాగ్య లక్ష్మీలకు నియామక పత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం రాష్ట్ర కోశాధికారి వరలక్ష్మీ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, వివేకానందనగర్ డివిజన్ అధ్యక్షులు సంజీవరెడ్డి, తెరాస నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, మాచర్ల భద్రయ్య, ఎల్లంనాయుడు, ఎండి.ఇబ్రహీం, హరినాథ్, ఆంజనేయులు దండుగుల రామకృష్ణ వెంకటయ్య, మంజుల, మాధవిరెడ్డి, శ్రీలతరెడ్డి, స్వరూప పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి నియోజకవర్గం

శాలువా కప్పి సత్కరిస్తున్న అరికెపూడి గాంధీ

వీధి దీపాల పునరుద్ధరణ

బేగంపేట, నవంబరు 14, ప్రభాతవార్త : బేగంపేట శ్యాం లాల్ బిల్డింగ్‌లో గడచిన 10 రోజులుగా పలు ప్రాంతాల్లో వీధిదీపాలు వెలగకపోవడంతో చీకటిలోనే ప్రజలు రాకపోకలు సాగించారు. ఈ విషయాన్ని స్థానికులు బిజెపి తరుపున జీహెచ్‌ఎంసీ కార్పోరేటర్‌గా బేగంపేట డివిజన్ నుంచి పోటీచేసిన రాజ్యలక్ష్మి ఆనంద్‌ను కలిసి సమస్యను విన్నవించారు. ఈ సమస్య విన్న వెంటనే స్పందించిన ఆమె ఈ విషయాన్ని జీహెచ్‌ఎంసీ వీధిలైట్ల విభాగం అధికారుల దృష్టికి తీసికెళ్లారు. వీధి దీపాలు లేకపోవడం తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి వివరించారు. ఈ సమస్యపై స్పందించిన జీహెచ్‌ఎంసీ సిబ్బంది సోమవారం శ్యాంలాల్ బిల్డింగ్‌లోని మీసేవా ఎదురులైన్, ఆర్బీఐ క్వార్టర్స్ ఎదురు లైన్, షాపర్స్‌స్టాప్ లైన్ తదితర ప్రాంతాల్లో వీధి దీపాలకు సరఫరా వచ్చేలా కృషి చేసారు. వీరి కృషితో ఆయా ప్రాంతాలకు వీధి దీపాల పునరుద్ధరణ జరిగింది. ఈ కార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయకులు నెమలి ఆనంద్, బిజెపి బేగం పేట డివిజన్ ప్రధాన కార్యదర్శి మధు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై మంత్రి సమీక్ష

కంటోన్మెంట్, నవంబర్ 14, ప్రభాతవార్త : దళిత బంధు 2వ విడత అర్హులైన లబ్ధిదారుల వివరాలను నాలుగు రోజుల్లో అందజేయాలని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సోమవారం మాసబ్ ట్యాంక్‌లోని తన కార్యాలయంలో నగరానికి చెందిన పలువురు ఎమ్మెల్యేలు, అధికారులతో దళిత బంధు, ఆసరా పింఛన్లపై సమీక్ష హోంమంత్రి మహమూద్ అలీతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. దళితులు ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు దేశంలో ఎక్కడా లేని విధంగా దళిత బంధు అనే గొప్ప కార్యక్రమాన్ని ముఖ్య మంత్రి కేసిఆర్ ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర ఎమ్మెల్యేలు జి.సాయన్న (కంటోన్మెంట్) ముఠా గోపాల్, కాలేరు వెంకటేశ్, కౌశర్ మొహినుద్దీన్,ఖాన్, గ్రేటర్ మేయర్ గద్వాల విజయ లక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్ రెడ్డి, అడిషనల్ కెలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సీ కార్పోరేషన్ ఈడి రమేశ్, రమేశ్, ఆర్‌డిఓలు వసంత కుమారి, జి.వెంకటేశ్వర్లుతో పాటు ఆయా మండలాల తహశీల్దార్‌లు పాల్గొన్నారు.

సమావేశంలో మంత్రి శ్రీనివాస్ యాదవ్

మధుమేహంపై అవగాహన శిబిరం

చార్మినార్, నవంబరు 14, ప్రభాతవార్త : అలసట, బరువు తగ్గడం, అధిక మూత్రం లక్షణాలతో పాటు నిత్యం వ్యాయామాలు చేయనందున మధుమేహం వ్యాధి వ్యాపిస్తుందని ప్రముఖ ఎండోక్రైనాలజిస్ట్ ఉస్మానియా ఆసుపత్రి ఎండోక్రైనాలజిస్ట్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ కె.నీలవేణి అన్నారు. ప్రపంచ డయాబెటిక్ దినోత్సవం సందర్భంగా సోమవారం ప్రభుత్వ సిటీ కళాశాలలో తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా డాక్టర్.నీలవేణి మాట్లాడుతూ క్రమం తప్పకుండ, నడక, వ్యాయామం చేయటం వల్ల రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించవచ్చునని తెలిపారు. ఎండోక్రైనాలజిస్ట్ ఉస్మానియా ఆసుపత్రి ఎండోక్రైనాలజిస్ట్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ కె.నీలవేణికి ఉత్తమ 2022 ఎండోక్రైనాలజిస్ట్ అవార్డును తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ రాజ్ నారాయణ్ ముదిరాజ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా ఆసుపత్రి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రతిభాలక్ష్మీ, ఉస్మానియా యూనివర్శిటి డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మహ్మద్ అక్తర్ అలీ, సిటీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాల భాస్కర్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సౌత్ డైరెక్టర్ ప్రేమ్‌చంద్ మునోత్ జైన్, రాజేందర్ ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

పాఠశాల-ఇంటర్ విద్య విద్యార్థుల భవితకు పునాది

హైదరాబాద్, నవంబర్ 14, ప్రభాతవార్త : పాఠశాల ఇంటర్ విద్య విద్యార్థుల బంగారు భవితకు పునాది లాంటిదని ఆర్టీసి ఎండీ సజ్జనార్ అన్నారు. ఈమేరకు రెసోనెన్స్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెసోఫెస్ట్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు. హుషారెత్తే పాటలకు అదిరే స్టెప్పులతో అలరించారు. అద్భుతమైన గీతాలను ఆలపించి ఆకట్టుకున్నారు. సజ్జనార్ మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు బానిస కాకూడదని.. ఎంతవరకు అవసరమో అంతే ఉపయోగించుకోవాలన్నారు. ఖాళీ సమయం దొరికితే టివిలకు, ఫోన్లకు కాకుండా క్రీడలకు సమయం కేటాయించాలన్నారు. సినీనటుడు అదవిశేషు మాట్లాడుతూ కష్టపడే తత్వం ఉన్న వారికి విజయం తప్పక వరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సినీదర్శకుడు తేజ, రెసోనెన్స్ హైదరాబాద్ డైరెక్టర్ పూర్ణచంద్రారావు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో తప్పులు సవరించుకోవాలి

సికింద్రాబాద్, నవంవర్ 14, ప్రభాతవార్త : ఓటరు జాబితాలో ఎవరిపై పేరైనా తప్పుగా ఉంటే సరిచేసుకోవాలని ఈఆర్ఓ, డిప్యూటీ కమిషనర్ దశరథ్ తెలిపారు. ఈనెల 9న ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించిన నేపద్యంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నేతలతో కార్యాల యంలో సమావేశం జరిపారు. ఇప్పటికే పార్టీల కార్యాలయాలకు ఓటరు జాబితాను పంపించడం జరిగిందని చెప్పారు. ఓటరు జాబితాలో తప్పులు ఉంటే డిసెంబర్ 8వ తేదీ వరకు సరిచేసుకునే అవకాశం ఉందని, ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన వారు ఎవరైనా ఓటరుగా పేర్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ ప్రతినిధి కె.ప్రకాశ్, కాంగ్రెస్ ప్రతినిధి ప్రవీన్‌కుమార్, ఎన్నికల విభాగం సెక్షన్ ఇంచార్జి కే. భజేందర్ బాబు, సీనియర్ అసిస్టెంట్ జయకృష్ణ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న అధికారులు, నేతలు

సుప్రసిద్ధ తెలుగు కథా రచయిత వాకాటి పాండురంగారావు

- అధికార భాషా సంఘం చైర్మన్ మంత్రి శ్రీదేవి

చిక్కడపల్లి, నవంబరు 14, ప్రభాతవార్త : సుప్రసిద్ధ తెలుగు కథా రచయిత వాకాటి పాండురంగా రావు అని తెలంగాణ అధికార భాషా సంఘం చైర్మన్ మంత్రి శ్రీదేవి పేర్కొన్నారు. సోమవారం ఎందరో మహాభానుభావులు మధురస్మృతులు కా ర్యక్రమంలో భాగగా ప్ర ముఖ సాహితీవేత్త వా కాటి పాండురంగారా వు జయంతి సభ గానసభ అధ్యక్షుడు కళావిఎస్. జనార్దన మూర్తి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా పాండురంగారావు చిత్రపటానికి నివాళులు అర్పిం చిన అనంతరం మంత్రి శ్రీదేవి మాట్లాడుతూ తెలుగువారపత్రికలకు అత్యధిక కాలం సంపాదకీయాలు చేశారని, ఆయన రాసిన సంపాదకీయాలు రెండు సంపుటాలలో ప్రచురితమైనాయని అన్నారు. ఆయన రచించిన లఘు కథలలో ఉపదేశ నేపథ్యాలుంటాయని, వాటిలో కొన్ని 'మిత్ర వాక్యం', 'మర ణం ఒక కామా', 'దిక్కూచి' ఉన్నాయన్నారు. ఇవే కాకుండా పాండురంగా రావు కథలు, చేతవెన్నముద్ద, సృష్టిలో తీయనిది వంటివి ప్రసిద్ధ రచనలు అని అన్నారు. గొప్ప రచనలు చేసినందుకుగాను ఆంధ్రసాహిత్య అకాడమి, గోపిచంద్, తెలుగు విశ్వవిద్యాలయం అవార్డులను అందుకున్నారని, సాహి త్య అకాడమి, నేషనల్‌బుక్ ట్రస్ట్‌కు కొంతకాలం సేవలను అందించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ మెజిషియన్, కళారత్న మల్లం రమేశ్, ప్రముఖ కవి చిక్కారామదాసు, గానసభ పాలకమండలి ఉపాధ్యక్షుడు కళాసుబ్బారావు మేధా తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

అఫ్జల్‌గంజ్, నవంబర్ 14, ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రంథాలయను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి. సబితాఇంద్రారెడ్డి వెల్లడించారు. 55వ జాతీయ గ్రంథాయల వారోత్సవాలను ఆమె సోమవారం అఫ్జల్‌గంజ్‌లోని రాష్ట్ర కేంద్ర గ్రంథాలయంలో పరిషత్ చైర్మన్ డాక్టర్ ఆయాచితం శ్రీధర్, పారిశ్రామిక వేత్త సమాఖ్య అధ్యక్షులు సుధీర్‌రెడ్డి, మౌళిక సదుపాయాల కల్పనా సంస్థచైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి, నగర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రసన్నరామ్మూర్తి, గ్రంథాలయం ఇన్‌చార్జ్ ముఖ్యగ్రంథ పాలకురాలు పి.వి.జి.రాణి ప్రారంభించారు. సుమారు 11లక్షల విలువైన పుస్తకాలను విద్యార్థుల సౌలభ్యం కోసం సుధీర్‌రెడ్డి అందచేస్తున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్రం అవిర్భాంచిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలో80వేల ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ జారీ చేశారని గుర్తు చేశారు. పోటి పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు కావాల్సిన పుస్తలను సమకూర్చేందు అన్ని గ్రంథాలయాల్లో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. హరిశంకర్, సత్యనారాయణ, శివయ్య, నాగేశ్వరావు, బుచ్చయ్య, షేక్‌అదమ్, బి.మహేందర్, నరేందర్, వరప్రసాద్ పాల్గొన్నారు.

పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

సిసి రోడ్డు పనులు ప్రారంభం

హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త : అంబర్‌పేట డివిజన్‌లోని అజాద్‌నగర్‌లో 15 లక్షల రూపాయల వ్యయంతో నూతన సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, జిహెచ్‌ఎంసి స్టాడింగ్ కమిటీ సభ్యుడు, అంబర్‌పేట కార్పోరేటర్ ఇ.విజయ్‌కుమార్‌గౌడ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా విజయం సాధించిన తరువాత నియోజకవర్గంలోని అనేక ప్రాంతాలలో సిసి రోడ్లు వేయడం జరిగిందన్నారు. కార్పోరేటర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో అంబర్‌పేట డివిజన్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు విష్ణు, శంకర్, సువర్ణ, కుషాల్, నాగరాజు, దుర్గ, టిఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్ధార్థ ముదిరాజ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం

- డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, నవంబర్ 14, ప్రభాతవార్త : సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ తెలిపారు. తమ శ్రేణులు ప్రజల్లో నిరంతరం పర్యటిస్తూ ఆయా కార్యాక్రమాలను విసృతంగా ప్రచారం చేయడంతో పాటు ప్రజల సమస్యల పట్ల నిరంతరం అవగాహన ఏర్పరుచుకుని సమస్యలను పరిష్కరించాలని నేతలు, కార్యాకర్తలకు సూచించారు. సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలో ఆయన సోమవారం విసృతంగా పర్యటించారు. స్థానికులతో ముచ్చటిస్తూ వివిధ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. కార్పొరేటర్ సామలహేమ, తహసీల్దార్ అయ్యప్ప, జలమండలి డీజీఎం వై. కృష్ణ ఇతర అధికారులు నేతలతో కలిసి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారుల ఇంటింటికి తిరిగి 78 మంది లబ్దిదారులకు రూ. 80లక్షల విలువచేసే చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గం ప్రజలకు మంచి సదుపాయాలు కల్పించేందుకు తాము తపిస్తున్నామని తెలిపారు. ఈ కార్యాక్రమంలో నేతలు తీగుళ్ల కిషోర్‌కుమార్ గౌడ్, కిరణ్‌కుమార్ గౌడ్, రామేశ్వర్‌గౌడ్ ఇతర నేతలు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్నటీడీపీ నేతల సమావేశం

ప్రజలకు తెలుగుదేశం పార్టీపై అభిమానం ఉంది

ధర్నాచౌక్, నవంబర్ 14, ప్రభాతవార్త : ప్రజలకు నేటికీ తెలుగుదేశం పార్టీపై అభి మానం ఉందని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి. సాయిబాబా అన్నారు. సోమవారం తెలు గుదేశం పార్టీ నూతన అధ్య క్షులు కాసాని జ్ఞానేశ్వర్‌ను కలిసి భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఇటీవల జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమం విజయవంతం అయి నందుకు వారు హర్షం వ్యక్తం చేశారు. పార్టీని క్షేత్రస్థాయి, డివిజన్ స్థాయి నుం డి పటిష్టం చేసేందుకు ప్రణాళికలు రూపొందించటానికి ఎన్టీఆర్ ట్రస్ట్‌భవన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పార్లమెంటరీ అధ్యక్షులు, ప్రధానకార్యదర్శులు కార్యనిర్వాహక కార్యదర్శులు, కార్యదర్శులు, అనుబంధ కమిటీ అధ్యక్షులతో సమావేశాలు నిర్వ హిస్తున్నట్లు వారు తెలిపారు. అందులో భాగంగానే ఈ నెల చివర వారంలో తెలుగుదేశం హైదరా బాద్ జిల్లా విస్తృత స్థాయి సమావేశాలు ఏర్పాటుచేయా లని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల కిషోర్, ప్రధాన కార్యదర్శి పి. బాలరాజ్‌గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజునాయక్, ప్రకాష్ ముదిరాజ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దోజు రవీంద్రాచారి, రాష్ట్ర కార్యదర్శు లు నాగు నగేష్, అంజాద్ అలిఖాన్ పాల్గొన్నారు.

హైకోర్టు స్టే ఉన్నా..అధికారులు కూల్చేస్తున్నారు

నంద కుమార్ భార్య చిత్రలేఖ ఆరోపణ

హైదరాబాద్, నవంబర్ 14, ప్రభాతవార్త : జిహెచ్‌ఎంసి అధికారులు నిబంధనలకు విరుద్దంగా తమ నిర్మాణాలను కూల్చేశారని ఎమ్మెల్యేల కొనుగోళ్ల కేసులో నిందితుడైన నందకుమార్ భార్య చిత్రలేఖ ఆరోపించింది. దీనిపై ఆమె పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని తెలిపింది. హైకోర్టు స్టే ఉన్నా అధికారులు తమ హో టల్‌ను కూల్చివేస్తున్నారని ఆరోపించింది. ఆ ల్యాండ్‌ను దగ్గుబాటి సురేష్‌బాబు, వెంకటేష్ వద్ద లీజ్‌కు తీసుకున్నామని, 2024వరకు గడువు ఉంద ని వివరించింది. కాగా ఫిల్మినగర్‌లోని ప్రొడ్యూసర్ దగ్గుపాటి సురేష్‌బాబు వెయ్యిగజాల స్థలాన్ని ఐదేండ్ల క్రితం నందకుమార్ లీజకు తీసుకున్నారు. అందులో డెక్కన్ కిచెన్ సెంటర్‌ను వీరు నిర్వహిస్తున్నారు. దానిముందు కొత్తగా రెండుషాపులు నిర్మాణాలు చేపట్టగా వాటికి అనుమతి లేదని ల్యాండ్ ఓనర్స్ కోర్టుకెళ్ళారు. కోర్టు..నోటీసులిచ్చినా, అలాగే కొనసాగించడంతో ఆదివారం అధికారులు ఆషాప్

నిబద్ధత, పట్టుదలతో ఏదైనా సాధించవచ్చు

తెలంగాణా రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ వకులా భరణం కృష్ణమోహన్‌రావు

దేవనార్ అంధుల పాఠశాలలో విధ్యార్థులకు బహుమతులు అందిస్తున్న వకులా భరణం

బేగంపేట నవంబరు 14, ప్రభాతవార్త : అనుకున్నది సాధించడానికి, ఆశించిన రీతిలో బతకడానికి అంగవైకల్యం ఏ విధమైన అడ్డుకా దని, అలా ఎందరో మహానీయులు ఆదర్శవంతమైన జీవితాలు గడిపారని, తెలం గాణ రాష్ట్ర బీసీ కమీషన్ ఛైర్మ న్ వకులా భరణం కృష్ణమో హన్ రావు అన్నారు. శాస్త్రవే త్తలుగా, నిపుణత గల వైద్యులుగా, విద్యా వేత్తలుగా, సామాజిక వేత్తలుగా సమాజ అభివృద్ధికి కృషి చేసిన ఎందరో మహానీయులు దివ్యాంగులు కావడం గమనించదగిన విషయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్ర మానికి దేవనార్ ఫౌండేషన్ ఫర్ ది బ్లైండ్ పాఠశాల వ్యవస్థాపక అధ్య క్షులు పద్మశ్రీ డా.సాయిబాబాగౌడ్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త పల్లె ఉపేందర్ గౌడ్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు.అమెజాన్ సంస్థ,హెచ్‌పి శ్రీశక్తి క్లబ్ సంస్థలు విధ్యార్థిని విధ్యార్థులకు బహుమతులు, తినుబండారాలు పంపిణీ చేసారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే కెపి వివేకానంద్

జీడిమెట్ల, నవంబర్14 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలో సుమారు రూ.1.76కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులకు సోమవారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హమీద్ బస్తీ, కృషి కాలనీ, దయానంద్‌నగర్, సుందర్‌నగర్, ఎన్టీఆర్‌నగర్‌లలో నూతన రోడ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన హమీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. డీఈఈ పాపమ్మ, ఏఈ సురేందర్ నాయక్, మాజీ కౌన్సిలర్ రంగారావు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్, నాయకులు రవిందర్ ముదిరాజ్, వెంకటస్వామి, యూసుఫ్, యాదగిరి, కాలనీలు, బస్తీల సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

వసంతనగర్‌లో కార్తీకమాస భోజనాలు

కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 14, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వసంత నగర్ బస్‌స్టాప్ వద్ద కార్తిక మాస వనభోజన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నేతలు మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావును ఆదర్శంగా తీసుకుని ప్రతీ ఒక్కరూ జీవితంలో ఎదగాలని, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగాలన్నారు. ఆయన అభిమాన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన భోజన కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా పరుషులు, మహిళలు, చిన్నపిల్లలు సుమారు 6వేల మంది ఎంతో ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఎన్‌టిఆర్ అభిమాన సంఘం సభ్యులు కార్పోరేటర్ మందాడి శ్రీనివాసరావు, కిలారు శ్రీనివాస్‌బాబు, సత్తార్, మధు, పిఎస్ఎన్‌రాజు, కుర్ర ప్రభు, రాజేష్, వెంగయ్య, వి.రామకృష్ణ, బి.పిచ్చయ్య, కె.సాంబశివరావు, ఎటు కూరి జనార్ధన్, యుగంధర్ పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి : జంపనప్రతాప్

నూతన సిఈఓ మధుకర్ నాయక్‌కు అభినందినలు తెలుపుతున్న జంపనప్రతాప్ తదితరులు

కంటోన్మెంట్,నవంబర్ 14 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు నూతన సిఈఓగా బాధ్యతలు చేపట్టిన మధుకర్ నాయక్‌ను బెంగుళూర్‌కు బదిలీ అయిన సిఈఓ అజిత్ రెడ్డిలను సోమవారం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిఈఓకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిరాజ్, షకీబ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మధుమేహంపై అవగాహనా ర్యాలీ

బేగంపేట నవంబరు 14, ప్రభాతవార్త : ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా బేగంపేట మ్యాక్సి విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో డయాబెటిక్ రెటినోపతి అవగాహన ర్యాలీని బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్‌లోని కంటి ఆస్పత్రి నుంచి సోమవారం ప్రారంభించింది. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో ఖైరతాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన 200 మందికి పైగా ఎన్‌సీసీ క్యాడెట్లు, మ్యాక్సి విజన్ వైద్యులు,సిబ్బంది, రోగులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ ర్యాలీ ద్వారా ప్రజలకు మధుమేహం గురించి అవగాహన కల్పించేందుకు నిర్వహించారు. ప్రతి సంవత్సరం నవంబరు 14న ప్రపంచ మధుమేహం దినోత్సవాన్ని పాటిస్తారు. ప్రపంచంలో రెండవ అత్యధిక డయాబెటిక్ జనాభా ఉన్న దేశం భారతదేశం, నివేదికల ప్రకారం భారత దేశంలో దాదాపు 77మిలియన్ల మంది మధుమేహంతో బాధపడుతున్నారని, అంత ర్జాతీయ మధుమేహ సమాఖ్య (ఐడీఎఫ్) నివేదిక పేర్కొంది.

చైల్డ్ లైన్ సే దోస్తీ గోడపత్రిక ఆవిష్కరణ

చైల్డ్ లైన్ సే దోస్తీ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరిస్తున్న రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతీక్‌జైన్

నార్సింగి, నవంబర్ 14 ప్రభాతవార్త : స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కేంద్ర ప్రభుత్వ సౌజన్యంతో 'చైల్డ్ లైన్ సే దోస్తీ' కార్యక్రమాన్ని ఈ నెల 14వ తేదీ నుంచి 20వరకు నిర్వహిస్తున్నామని కస్తూర్బాగాంధీ ట్రస్టు ఇంచార్జి పద్మావతి తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

నిట్ నెం.73/E.E14/GHMC/2022-23, తేది: 12.11.2022, పని పేరు: GHMC, డివిజన్-14 KZ క్రింద వివిధ సివిల్ ఇంజనీరింగ్ పనులు, అంచనా మొత్తం: ECV (రూ.లక్షలలో) 77.20, బిడ్స్ స్వీకరణకు ప్రారంభ, చివరి తేదీలు, సమయం: 14.11.2022/ఉ.11.00 గం. 21.11.2022/ఉ.11.00 గం., అధికారి పేరు, చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-14 GHMC, 5వ అంతస్తు, ఆబిడ్స్ పార్కింగ్ కాంప్లెక్స్, ఆబిడ్స్, హైదరాబాద్, 9989930428. తదుపరి వివరాల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-14, GHMC
DIPR.No.8964-PP/CL/Advt/1/2022-23, తేది: 14.11.2022

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC యూసుఫ్‌గూడ హైదరాబాద్, SLPZ డివిజన్ నం.19 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం
GHMC

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన నెం.30/EE/DIV-19/SLPZ/GHMC/2022-23, తేది: 14.11.2022
నిట్ నెం. పైన పేర్కొన్నది. పనుల సంఖ్య: 11 సం. సివిల్ పనులు, అంచనా మొత్తం రూ.లక్షలలో 318.10, డౌన్‌లోడ్ ప్రారంభ/ముగింపు తేదీలు, సమయం: 15.11.2022 మ.2.00 గం., 21.11.2022 మ.2.00 గం. వరకు మాత్రమే, అధికారి పేరు, చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-19, GHMC, శ్రీ యు. రాజ్‌కుమార్: 9963550654. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @ https://www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-19, (SLPZ) GHMC
